LV Prasad Eye Institute

**పత్రికా ప్రకటన**

**రెటినోబ్లాస్టోమాపట్ల అవగాహన పెంచడానికి మరియు చికిత్సకొరకు నిధులు సేకరించడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఫ్లాగ్‌షిప్ వైటథాన్ పరుగు (ఆరవ ఎడిషన్) నిర్వహించబడింది**

**హైదరాబాద్, మే 19, 2024** – పిల్లలలో రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) త్వరిత గుర్తింపుపట్ల అవగాహన పెంచడానికి మరియు దాని చికిత్సకై నిధులు సమకూర్చడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) మే 19వ తేదీన 'వైటథాన్' పరుగు ఆరవ ఎడిషన్ నిర్వహించింది. ప్రతి సంవత్సరం మే నెల రెండవ ఆదివారంనాడు ప్రారంభమై ఏడు రోజులపాటు నిర్వహించబడే ప్రపంచ రెటినోబ్లాస్టోమా అవగాహనా వారాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పరుగును గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులో ఉదయం 5.45 కు మాదాపూర్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ డా వినీత్ జి, ఐపిఎస్ ఫ్లాగ్ ఆఫ్ చేసారు.

వైటథాన్ పరుగు నుంచి సేకరించిన నిధులు రెటినోబ్లాస్టోమాతో బాధపడుతున్న పేద పిల్లలకు ఉచితంగా చికిత్స చేయడానికి మరియు భావి పరిశోధనకు మద్దతునివ్వడానికి వినియోగిస్తారు. ఈ సంవత్సరం, 2000కు పైగా ఔత్సాహికులు కార్యక్రమానికి దృఢమైన సామాజిక మద్దతును ప్రదర్శిస్తూ, ఈ లక్ష్యంలో చేరారు.

రెటినోబ్లాస్టోమా మూడు ఏళ్ల లోపలి వయస్సు పిల్లలను ప్రాథమికంగా ప్రభావితం చేసే ఒక అరుదైన కంటి కాన్సర్. చికిత్సలో అనేక నెలల నిశిత పర్యవేక్షణతో పాటు సాధారణంగా అనేక ఖరీదైన ప్రక్రియలు మరియు శస్త్రచికిత్సలు ఉంటాయి. గత దశాబ్దంగా, ఎల్విపిఇఐ 2500కు పైగా రోగులకు చికిత్సనందించింది. అందులో దాదాపు 60-65% ఉచితం. వార్షికంగా సంస్థ 150 నుంచి 200 కొత్త రెటినోబ్లాస్టోమా కేసులకు చికిత్స చేస్తుంది. అందులో 40%మంది తీవ్ర దశలలో మరియు 10% చివరి దశలో ఉంటున్నారు. త్వరిత గుర్తింపు మరియు చికిత్స పిల్లలలో మెరుగైన ఫలితాలను ఇస్తుంది.

**వైటథాన్:** వైటథాన్ పిల్లలలో ప్రాణ మరియు దృష్టి హాని కలిగించే కంటి కాన్సర్ – రెటినోబ్లాస్టోమా త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకై అవగాహన కలిగించడానికి మరియు నిధుల సేకరణపై కేంద్రీకరించే ఎల్విపిఇఐ వార్షిక లక్ష్య-సంబంధిత కార్యక్రమం. సత్వరంగా చికిత్స చేస్తే కాన్సరును నయం చేయవచ్చు కాబట్టి కార్యక్రమం త్వరిత గుర్తింపు ప్రాధాన్యతను ఎత్తిచూపుతుంది. పిల్లల కళ్ళలో తెల్లని ప్రతిబింబం రెటినోబ్లాస్టోమా ముఖ్య లక్షణం. దీనికి తక్షణ వైద్య సహాయం అవసరం. పిల్లల కళ్ళపై కాంతిని ప్రకాశింపజేసినపుడు, ముఖ్యంగా ఫ్లాష్ తో ఫోటోలు తీసినప్పుడు వారి కనుపాపలో (వెనుకభాగం) కనబడే తెల్లని లేదా పసుపుపచ్చని-తెల్లని మెరుపే **తెల్లని ప్రతిబింబం**. అల్ప దృష్టి, కంటి ఎరుపుదనం మరియు మెల్లకన్ను వంటివి ఇతర లక్షణాలు.

**మద్దతు మరియు పాల్గొనడం:** వైటథాన్ విజయానికి సమాజం, స్పాన్సర్లు, మరియు స్వచ్ఛంద కార్యకర్తల అఖండ భాగస్వామ్యం మరియు మద్దతు కారణమని చెప్పవచ్చు.

**డైమండ్ స్పాన్సర్లు**: ఆల్కాన్ లాబొరేటరీస్ (ఇండియా) ప్రై. లి.

**గోల్డ్ స్పాన్సర్లు**: నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) లి., జిటిఎన్ ఇండస్ట్రీస్ లి., గెటౌర్ మెడిజిన్‌టెక్నిక్ జిఎంబిహెచ్

**సిల్వర్ స్పాన్సర్స్**: ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

**బ్రాంజ్ స్పాన్సర్స్**: అశ్విని హోమియో & ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ ప్రై. లి., బయోమెడిక్స్ ఆప్టోటెక్నిక్ & డివైజెస్ ప్రై. లి., ఈఎన్ఎఎం హోల్డింగ్స్ ప్రై. లి., క్యూర్ ఫౌండేషన్ మరియు పీపుల్ ప్రైమ్ వరల్డ్ వైడ్ ప్రై. లి.

**సపోర్టర్స్**: ఏషియన్ సర్జికల్ కంపెనీ అండ్ ఏషియన్ ఇంజినీరింగ్ కంపెనీ, జిఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీసెస్ మరియు అలంకార్ ట్రేడర్స్

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 300కు పైగా కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 89 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

మరింత సమాచారానికి దయచేసి సంస్థ వెబ్‌సైట్ www.lvpei.org సందర్శించండి.

**సంప్రదించడానికి సమాచారం:**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఫోన్: +91 40 6810 2272

ఈమెయిల్: aneetha.kanukolanu@lvpei.org

వెబ్‌సైట్: www.lvpei.org